కొత్త రైల్వే లైన్ల ఆవశ్యకత : ఎంపి లింగయ్య

మన తెలంగాణ / న్యూఢిల్లీ : తెలంగాణలోని ఉమ్మడి నల్గొండ జిల్లాలో కొత్త రైల్వే లైన్ ఏర్పాటుకు సర్వే చేయించాలని టిఆర్ఎస్ ఎంపి బి లింగయ్య యాదవ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం రాజ్యసభలో ఒక ప్రత్యేక ప్రస్తావన చేస్తూ చిట్యాల నుంచి నార్కెట్ పల్లి, నకిరేకల్, సూర్యాపేట, కోదాడ, ఆంధ్రప్రదేశ్ లోని జగ్గయ్యపేట వరకు కొత్త రైల్వే లైన్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను లింగయ్య యాదవ్ పేర్కొన్నారు. ఈ రైల్వేలైన్ ద్వారా హైదరాబాద్, అమరావతిల మధ్య రైల్వే కనెక్టివిటీ ఏర్పాటవుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్ వ్యవస్థీకరణలో భాగంగా సూర్యాపేటను జిల్లాగా ఏర్పాటుచేసిందని, జాతీయ రహదారి 65పై ఉందని, ఈ రహదారిలో ట్రాఫిక్ రద్దీ అధికమని లింగయ్య యాదవ్ తెలిపారు. కోదాడ రెవిన్యూ డివిజన్ ప్రధాన కార్యాలయమని, ఈ జిల్లాలో సిమెంట్ పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయని, అందువల్ల ఈ ప్రాంతంలో కొత్త రైల్వే లైన్ అవసరమని లింగయ్య యాదవ్ వివరించారు.

అదృశ్యమైన వార్డెన్‌పై కేసు

మన తెలంగాణ/హైదరాబాద్: అధికారుల వేధింపులతో తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని సెల్ఫీ వీడియో, సూసైడ్ నోట్ రాసి పెట్టి అనుమానాస్పద స్థితిలో అదృశ్యమైన చర్లపల్లి జైలు వార్డెన్ శ్రీనివాస్‌గౌడ్‌పై కుషాయిగూడ పోలీసులు కేసు నమోదు చేశారు. జైలు సూపరింటెండెంట్ ఎమ్ఆర్ భాస్కర్ ఈ మేరకు శ్రీనివాస్‌గౌడ్‌పై హోగమేఘాలపై ఆదివారం రాత్రి ఫిర్యాదు చేశారు. సెల్ఫీ వీడియో, సూసైడ్ నోట్ వాట్సాప్‌లలో వైరల్ కావడంతో ఆందోళన చెందిన జైలు అధికారులు ముందు జాగ్రత్త చర్యగా శ్రీనివాస్‌గౌడ్‌పై ఫిర్యాదు చేశారని అనుమానిస్తున్నారు. శ్రీనివాస్‌గౌడ్ ఖైదీల వద్ద నుంచి రూ.200 లంచం తీసుకున్నాడని, విధులకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇదిలా వుండగా ఆత్మహత్య చేసుకుంటున్నానని చెప్పిన శ్రీనివాస్‌గౌడ్ అదృశ్యమై రెండు రోజులు గడుస్తున్నా ఇంత వరకు అతని ఆచూకీ లభించలేదు. శ్రీనివాస్‌గౌడ్ నిజంగా ఎక్కడైనా ఆత్మహత్యకు పాల్పడ్డాడా లేదా అధికారులను బెదిరించేందుకే ఇలా చేశాడా అనే విషయం ఇంకా తేలలేదు. అతని కుటుంబ సభ్యులు మాత్రం ఆందోళన చెందుతున్నారు. అతను ఎక్కడున్నా క్షేమంగా ఇంటికి రావాలంటూ వారు కోరుకుంటున్నారు.మరో పక్క పోలీసులు కుషాయిగూడ పోలీసులు శ్రీనివాస్‌గౌడ్ అదృశ్యంపై అతని కుటుంబ సభ్యులను విచారిస్తున్నారు. అతని సెల్‌ఫోన్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు.

రాహుల్ పర్యటన కోసం స్పెషల్ బస్

మన తెలంగాణ/ హైదరాబాద్ : ఎఐసిసి అధ్యక్షులు రాహుల్ గాంధీ ఈ నెల 13, 14 తేదీలలో తెలంగాణలోని హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలలో పర్యటనకు రానున్న నేపథ్యంలో టిపిసిసి కొత్త బస్సును ఏర్పాటు చేసింది. గాంధీభవన్‌లో సోమవారం నాడు ఈ బస్సును టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి పలువురు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నేతలు పరిశీలించారు. ఈ బస్సులో కేవలం ఆరు సీట్లు ఉన్నాయి. హైడ్రాలిక్ మిషన్ ద్వారా బస్సుపైన ఏర్పాటు చేసిన స్టేజ్‌కు వెళ్ళే సౌకర్యం ఏర్పాటు చేశారు. రాహుల్ గాంధీ ఇదే బస్సుపై నుంచి ప్రజలనుద్దేశించి మాట్లాడేలా ఏర్పాట్లు చేశారు. బస్సుకు చుట్టు లైట్లు, సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. రాహుల్ పర్యటకు వెళ్లినపుడు ఆరుగురు ముఖ్యులతో బస్సులోనే సమావేశం అయ్యేలా ఏర్పాట్లున్నాయి. ఇదిలా ఉండగా రాహుల్ గాంధీ పర్యటనపై ఉత్తమ్ కుమార్ రెడ్డి గాంధీభవన్‌లో ఏర్పాట్ల గురించి నాయకులతో సమావేశమయ్యారు.ఈ సమావేశంలో మాజీ ఎంఎల్‌ఎ సుధీర్ రెడ్డి, నందికంటి శ్రీధర్, సోహెల్, ఫిరోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాహుల్ సభలను ఏర్పాటు చేసిన శంషాబాద్, నాంపల్లి తదితర ప్రాంతాలను వారు పరిశీలించారు.

కెసిఆర్ సోదరి లీలమ్మ కన్నుమూత

అర్థాంతరంగా ఢిల్లీ పర్యటన రద్దు

మృతదేహాన్ని చూసి చలించిపోయిన ముఖ్యమంత్రి

మన తెలంగాణ/ హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సోదరి లీలమ్మ (78) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం నగరంలోని యశోధా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. సోదరి హఠాన్మరణంతో దిగ్భ్రాంతికి గురైన సిఎం కెసిఆర్ తన ఢిల్లీ పర్యటనను అర్థాంతరంగా రద్దు చేసుకుని హైదరాబాద్ చేరుకున్నారు. మధ్యాహ్నం ఒంటిగంటకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు చేరుకున్న ఆయన నేరుగా తన సోదరి నివసిస్తున్న అల్వాల్ ప్రాంతానికి వెళ్ళి మృతదేహాన్ని చూసి ఒక్కసారిగా చలించిపోయారు. లీలమ్మతో గడిపిన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని భావోద్వేగానికి లోనయ్యారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో రెండో సోదరి విమలాబాయి చనిపోగా ప్రస్తుతం నాల్గవ సోదరి లీలమ్మను కోల్పోయారు. మంత్రి కెటిఆర్ సైతం తన సిరిసిల్ల పర్యటనను రద్దు చేసుకున్నారు. విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబునాయుడు కెసిఆర్‌కు ఫోన్‌చేసి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రులు మహమ్మూద్‌అలీ, కడియం శ్రీహరితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు తమ విచారాన్ని వ్యక్తం చేశారు.

స్వస్థలం ఎల్లారెడ్డి : లీలమ్మకు కాంతారావు, మదుసూధన్‌రావు అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. వారి స్వస్థలం రాజన్న సిరిసిల్లా జిల్లా ఎల్లారెడ్డి మండలం పదిర గ్రామం. కాగా యశోధా ఆసుపత్రికి మంత్రులు కెటిఆర్, హరీశ్‌రావు, సిఎం కెసిఆర్ సతీమణి శోభ తదితరులు వెళ్ళి లీలమ్మ పార్థివదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆసుపత్రి నుంచి లీలమ్మ భౌతికకాయాన్ని ఆమె నివాసానికి తరలించారు. లీలమ్మ కెసిఆర్‌కు నాలుగో అక్క. ఆయనకు మొత్తం పది మంది తోబుట్టువులు ఉన్నారు. వీరిలో ఎనిమిది మంది అక్కలు, ఒక అన్న, ఒక చెల్లి ఉన్నారు.

నివాళులు అర్పించిన సిఎం కెసిఆర్

సోమాజిగూడ యశోధా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన లీలమ్మ భౌతికకాయానికి సిఎం కెసిఆర్ నివాళులు అర్పించారు. పార్థివదేహాన్ని చూసి ఆయన ఉద్వేగానికి గురయ్యారు. అల్వాల్‌లో జరిగిన అంత్యక్రియలకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. లీలమ్మ బంధువులైన మంత్రులు హరీష్‌రావు, కెటిఆర్, కవిత, రాజ్యసభ సభ్యుడు సంతోష్‌కుమార్ కుటుంబ సమేతంగా హాజరయ్యారు. మధ్యాహ్నం ఢిల్లీ పర్యటన నుంచి అర్ధాంతరంగా నగరానికి చేరుకున్న కేసిఆర్ 4 గంటల 10 నిముషాల నుండి 5 గంటల 10 నిముషాల వరకు గంట పాటు అల్వాల్‌లో జరిగిన అంత్యక్రియ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. హోంశాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఉపముఖ్యమంత్రి మహమూద్‌అలీ, ఎంఎల్‌సిలు హన్మంత్‌రావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, స్థానిక ఎంఎల్ఏ కనకారెడ్డి, కంటోన్మెంట్ ఎంఎల్ఏ జి. సాయన్న. వివేక్, కాంగ్రెస్ నేత షబ్బీర్‌అలీ, నగర మేయర్ బొంతు రాంమోహన్, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, మైనింగ్ చైర్మన్ షేరి సుభాష్‌రెడ్డి, టి న్యూస్ సిఇఓ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేందర్‌నాథ్ సర్కిల్ సిబ్బందితో స్థానికంగా ఏర్పాట్లను చేశారు. సిఎం రాకతో పోలీసు ఉన్నతాధికారులు ఉదయం నుండి అల్వాల్‌లో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పా టు చేసి అల్వాల్ ప్రధాన రహదారిపై ఆంక్షలు విధించారు.

MALLA REDDY ENGINEERING COLLEGE (MREC)
MALLA REDDY COLLEGE OF ENGINEERING & TECHNOLOGY (MLRD)
MALLA REDDY INSTITUTE OF MANAGEMENT (MRIM)
Maisammaguda, Dhulapally, Kompally, Secunderabad – 500100.

TS ICET SPOT ADMISSIONS - I YEAR MBA-2018

Eligible candidates who have not taken admission anywhere so far with TS ICET Rank or without can attend spot admission in the respective colleges along with all original certificates on 09th August 2018 at 11:00 A.M. The college wise vacancies are available as under:

COLLEGE CODE	VACANCY	COLLEGE CODE	VACANCY	COLLEGE CODE	VACANCY
MREC	05	MLRD	36	MRIM	25

The selected candidates are required to pay Tuition Fee and Processing Fee of Rs.1200/- by ICET qualified candidates and Rs.2000/- for non qualified candidates. Spot admissions will be carried out strictly as per the Guidelines issued by the Convener TS ICET-2018.

Note: Tuition Fee Rs. 27,000/- P.A. (Fee Reimbursement not applicable)

కూలీల అడ్డాల్లోనే సభ్యత్వ నమోదు

మనతెలంగాణ/హైదరాబాద్: రాష్ట్రంలో పెరుగుతున్న పట్టణీకరణలో భాగంగా భవననిర్మాణ కార్మికుల వృత్తినైపుణ్యత, ఆరోగ్యంపై ప్రభు త్వం దృషి సారించింది. భవననిర్మాణ రంగాన్ని పరిశ్రమగా తీర్చిదిద్ది దేశానికే ఆదర్శంగా తీసుకురావాలని కార్మిక శాఖ అనేక సంస్కరణలను ప్రారంభించింది. ఇప్పటికే అమల్లో ఉన్న పథకాలకు నిధుల పెంపుతో పాటు కొత్తపథకాలు ప్రవేశపెట్టాలని యోచిస్తుంది.ఈ నేపథ్యంలో కార్మిక సంక్షేమశాఖ గుర్తింపు ఉన్న 10.62 లక్షల కార్మికులకు ఆరోగ్యకార్డులు ఇచ్చేందుకు కార్మిక సం క్షేమ శాఖ విధివిధానాలను రూపొందిస్తుంది. సంవత్సరానికి 90 రోజులు భవననిర్మాణరంగం లో పనిచేస్తూ ఆదార్ కార్డు కలిగిఉన్న కార్మికులను ఈపథకంలో చేర్చాలని కార్మిక శాఖ సూత్రప్రాయంగా నిర్ణయించింది. అలాగే సంవత్సరానికి ఒకసారి సభ్యత్వం రినివల్ చేసే విధానాన్ని ఐదు సంవత్సరాలకు పొడిగించింది.నెలకు రూ పాయి చొప్పున ఐదు సం.రాలకు.60రూపాయలు, సంక్షేమనిధికి మరో రూ.100చెల్లించి సభ్యత్వం తీసుకునే కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కార్మిక శాఖ నిర్ణయించింది. రాష్ట్రంలోని భవననిర్మాణ కార్మికుల ందరూ పథకం పరిధిలోకి చేరాలంటే మరో మూడులక్షల వరకు కార్మికులు సంక్షేమ శాఖ సభ్యత్వం పొందాల్సి ఉంది. కార్మికుల్లో అత్యధికంగా నిరక్షరాస్యులు ఉండటం, అడ్డమీద కూలీలుగా పనిచేయడం, రోజువారి ఉపాధి వెతుక్కోవడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. రాష్ట్రం లో భవన నిర్మాణ కార్మికుల అడ్డల దగ్గర అధికారు లు అవగాహన సమావేశాలుఏర్పాటుచేసిసంక్షేమప థకాలను వివరించాలని భావిస్తుంది.

బిసిలపై కేంద్రం నిర్లక్ష్యం

రాజ్యసభ సభ్యుడు బండ ప్రకాశ్

మన తెలంగాణ/న్యూఢిల్లీ : ఈ దేశంలో బిసిల జనాభా గణన కోసం 1956 నుంచి ఇప్పటిదాకా ఎవరూ చిత్తశుద్ధితో ప్రయత్నించకపోవడం దురదృష్టకరమని టిఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు బండ ప్రకాశ్ వ్యాఖ్యానించారు. బిసిల కోసం ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రాజ్యసభలో ఓబిసి బిల్లుపై సోమవారం జరిగిన చర్చలో ఆయన పాల్గొంటూ బిసిల జనాభాను గణించకుండా వారికి ఏ విధమైన కార్యక్రమాలు అమలు చేస్తున్నారో అర్థం కావడంలేదని వ్యాఖ్యానించారు. బిసిలకు 1990 నుంచి 27 శాతం రిజర్వేషన్లు ఉన్నప్పటికీ పూర్తిగా అమలు కావడం లేదన్నారు. యూజిసి గణాంకాలు ప్రకారం 31,446 మంది ప్రొఫెసర్లు నియమితులు కాగా కేవలం 9,130 మంది మాత్రమే ఎస్‌సి, ఎస్‌టి, ఓబిసి లకు చెందినవారని, అమలుకావలసిన 49.5 శాతం రిజర్వేషన్ లో 29 శాతం మాత్రమే అమలయిందని గుర్తుచేశారు. కేంద్ర బడ్జెట్ లో 68 కోట్ల మంది ప్రజల కోసం రూ .6,908 కోట్లు కేటాయించారన్నారు. తెలంగాణలో సిఎం కెసిఆర్ బిసిల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని, బిసిల అభివృద్ధికి రూ.11,500 కోట్లు కేటాయించారని బండ ప్రకాష్ చెప్పారు. రాజ్యసభలో ఆరుగురు తెరాస సభ్యులున్నారని, వారిలో నలుగురు బిసిలని, ముఖ్యమంత్రి కెసిఆర్ వల్లే తాము పార్లమెంట్‌లో ఉన్నామని బండ ప్రకాష్ పేర్కొన్నారు.

నీళ్లసీసాలపై వివరాలేవి?



మన తెలంగాణ/ హైదరాబాద్ : డబ్బు పెట్టి కొన్న మంచినీటి వల్ల ఏదైనా సమస్య ఎదురైతే వినియోగదారుడిగా ఎక్కడ కేసు నమోదు చేయాలో ఆ సీసాపై వివరాలు లేకపోవడంపై హైకోర్టు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసింది. సాదాసీదా మంచి నీటి సీసా కూడా కాదు. పేరు ప్రఖ్యాతలు ఉన్న కిన్లే వాటర్ బాటిల్‌పై అడ్రస్‌గానీ, ఫోన్ నెంబర్‌గానీ లేకపోవడంపై ప్రధాన న్యాయమూర్తి రాధాకృష్ణన్, న్యాయమూర్తి రామసుబ్రమణియన్‌లతో కూడిన డివిజన్ బెంచ్ విస్మయాన్ని వ్యక్తం చేసింది. మెదక్ జిల్లా, పాశమైలారంలోని హిమజల్ బేవరేజస్ ప్రై వేట్ లిమిటెడ్ 'కిన్లే' బ్రాండ్ కింద తాగునీటిని సరఫరా చేస్తుంది. హిందుస్థాన్ కోకా కోలా బేవరేజస్ ప్రై వేట్ లిమిటెడ్‌కు చెందినది కిన్లే. తెలంగాణ తూనికలు, కొలతల శాఖ గత ఏప్రిల్ 2న తనిఖీలు నిర్వహించినప్పుడు.. కిన్లే మంచినీటి సీసాలపై అడ్రస్‌గానీ, ఫిర్యాదు చేయాల్సిన ఫోన్ నెంబర్‌గానీ లేకపోవడంతో లక్ష మంచినీటి సీసాలను సీజ్ చేశారు. ఇలా చేయడాన్ని తూనికలు, కొలతల కంట్రోలర్ బలపర్చారు. దాంతో హిమజల్ కంపెనీ హైకోర్టును ఆశ్రయించారు. కంపెనీ వివరాలు, ఫిర్యాదు చేయాల్సిన ఫోన్ నెంబర్, ఇమెయిల్ అడ్రస్ ఉన్నాయని, వ్యక్తి పేరులేదని చెప్పి సీజ్ చేయడం చెల్లదని సింగిల్ తేల్చారు. సీజ్ చేసిన సీసాలను అప్పగించాలన్న ఉత్తర్వులను తూనికలు, కొలతల శాఖ అప్పీల్ చేసిన వ్యాజ్యాన్ని సోమవారం ప్రధాన న్యాయమూర్తితో కూడిన డివిజన్ బెంచ్ విచారణ చేసేప్పుడు ఒక ధర్మసదేహం వచ్చింది. చట్ట నిబంధనలు ప్రభుత్వ లాయర్ చెబుతుండగానే ప్రధాన న్యాయమూర్తి తన సిబ్బందిని పిలిచి డబ్బులిచ్చి కోర్టు ఆవరణలోని క్యాంటీన్ నుంచి మంచినీటి సీసాను కొనుగోలు చేయించుకుని స్వయంగా తెప్పించుకున్నారు. కొనుగోలు చేసిన బిస్లరీ మంచినీటి సీసాపై ఫిర్యాదు చేయాల్సిన అడ్రస్, అమ్మకందారుడి పేరు, ఫిర్యాదు ఎవరికి చేయాలో అతని పేరు, ఫోన్ నెంబర్ వంటి వివరాలు లేవని, టోల్‌ఫ్రీ నెంబర్ మాత్రమే ఉందని స్వయంగా ప్రధాన న్యాయమూర్తి గుర్తించారు. వెంటనే ప్రభుత్వ లాయర్ స్పందిస్తూ.. కిన్లే పైనే కాకుండా బిస్లరీ మంచినీటి సీసాల తప్పిదాలపై కూడా చర్యలు తీసుకుంటామని హైకోర్టుకు హామీ ఇచ్చారు.ప్రభుత్వం తీసుకునే చర్యల్ని వివరించాలని ఆదేశించిన డివిజన్ బెంచ విచారణను 8వ తేదీ బుధవారానికి వాయిదా వేశారు.

ఆస్తుల అమ్మకం కొరకు ఆన్‌లైన్ ఇ-వేలం
ఫినిక్స్ ఎఆర్‌సి ప్రైవేట్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్ : ధని కార్పొరేట్ పార్క్, 5వ అంతస్తు, 158, C.S.T. రోడ్, కలినా, శాంతాక్రజ్ (తూర్పు), ముంబయి - 400098.
Tel: 022- 6741 2314, Fax: 022- 6741 2313, CIN: U67190MH2007PTC168303
Email: info@phoenixarc.co.in Website: www.phoenixarc.co.in

ఆన్‌లైన్ ఇ-వేలం కొరకు బహిరంగ ప్రకటన
(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002, (SARFAESI యాక్ట్) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 సందరి రూలు 6, 7, 8 & 9 తో చదువబడు నదుపాయముల క్రింద)

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకమునకు మరియు రుణగ్రహీతకు మరియు ప్రత్యేకించి హామీదారుకు తెలియజేయడమేమనగా (ఫినిక్స్) ఎఆర్‌సి ప్రైవేట్ లిమిటెడ్ వారి తరపున ఫినిక్స్ ట్రస్ట్ ఎఫ్‌వై 15-4(ఫినిక్స్) ట్రస్టీగా వ్యవహరించబడుతూ వారికి తనఖా పెట్టిన ఈ క్రింది అస్తులను (ఫినిక్స్) (వారి ఒప్పందం తేది:28.06.2014 వారి పేరున యూకో బ్యాంక్ వారి రుణసదుపాయములను పరిశీలించి) " ఏది ఎలా ఉన్నదో అది అలానే" పద్ధతిన SARFAESI చట్టం, సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002 యొక్క రూల్ 6,7,8&9 లోని సదుపాయాల ప్రకారం బకాయి, భవిష్య వడ్డీ మరియు చార్జీలు వసూలు కొరకు దిగువ తెలిపిన ఆస్తిని మా వెబ్‌సైట్ అనగా http://www.bankauctions.com పై ఆన్‌లైన్ ఇ-వేలం ద్వారా అమ్మబడును.

రుణగ్రహీత పేరు:	వివిఎస్‌జి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్లాట్ నెం.41, బిహెచ్ఇఎల్ ఎన్‌క్లేవ్, అక్బర్ రోడ్, బోయిన్‌పల్లి-1, సికింద్రాబాద్, ఆంధ్రప్రదేశ్ - 500009.
హామీదారుల పేర్లు:	కిషోర్ కుమార్ పుట్ట, భానుప్రియ పుట్ట, ప్రభాకర్ కెవిఎస్, పుట్ట చంద్రకళావతి
24.06.2013 నాటికి మొత్తం బకాయి రుణం	రూ.9,88,38,943/- (రూ. తొమ్మిది కోట్ల ఎనభైఎనిమిది లక్షల ముప్పైఎనిమిది వేల తొమ్మిది వందల నలభైమూడు మాత్రమే) + సాలుకు 18.5% చొప్పున నెలసరి చక్రవడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, చార్జీలు, ధరలు మొ॥వి అదనం.
SARFAESI యాక్ట్,2002 ప్రకారం స్వాధీనం చేసుకున్నది.	22.06.2016
తనిఖీ తేది:	తేది:14.08.2018 (పద్నాలుగు ఆగస్టు రెండు వేల పద్దెనిమిది)(మంగళవారం) - ఉ.11.00గం.ల నుండి మ.1.30గం.ల మధ్య
ధరావతు సొమ్ము	రూ.5,10,300/- (రూ.ఐదు లక్షల పది వేల మూడు వందలు మాత్రమే) ధరావతు సొమ్మును RTGS ద్వారా "ఫినిక్స్ ట్రస్ట్ ఎఫ్‌వై 15-4" కరెంట్ ఖాతా నెం.4011453220, కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్: కలీనా, ముంబయి, IFSC కోడ్: KKBK0000631 వారి పేరున పంపవలెను.
బిడ్లు దాఖలుకు ఆఖరి తేది (ఇ-వేలం)	తేది: 27.08.2018 (ఇరవైఏడు ఆగస్టు రెండు వేల పద్దెనిమిది) (సోమవారం)- బ్యాంకింగ్ సమయం ముగింపుకు పూర్వమే
రిజర్వు ధర	రూ.51,03,000/- (రూ.యాభైఒక్క లక్షల మూడు వేలు మాత్రమే)
బిడ్ ఇంక్రిమెంట్	రూ.50,000 & గుణాంకములలో
ఇ-వేలం తేది:	28.08.2018 (ఇరవైఎనిమిది ఆగస్టు రెండు వేల పద్దెనిమిది)(మంగళవారం)-ఉ.11.00గం.ల నుండి మ.12.00గం.ల మధ్య
వేలం పద్ధతి	ఆన్‌లైన్ ఇ-వేలం

వేలం వేయబోవు సెక్యూర్డ్ అస్తుల వివరణ: కుమారి భానుప్రియ పుట్టకు చెందిన ఆస్తి: సికింద్రాబాద్ కంటోన్మెంట్, సిక్ రోడ్, తోకట్ట గ్రామములోని అహ్లువాలియాస్ సర్వాజ్ కృష్ణ ఎన్‌క్లేవ్‌లోని సర్వే నెం.156/1లోని ప్లాట్ నెం.లు: డి, ఇ, ఎన్, ఓ, ఎం, ఎఫ్, ఎల్, కె, జె, ఎల్, ఎన్ & జిలో మొత్తం 3561.84చ.గ.లకుగాను 46చ.గ. అవిభాజ్య వాటాగాగల భూమిలో 1795చ.అ. (నికరం + కామన్) విస్తీర్ణములో నిర్మించిన అహ్లువాలియాస్ ఎస్.ఎం.ఆర్. సర్వాజ్ ప్లాజాలోని 1వ అంతస్తు, ఆఫీస్ నెం.107 యొక్క భూమి మరియు భవనము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పబ్లిక్ రోడ్, దక్షిణం: పబ్లిక్ రోడ్, తూర్పు: పబ్లిక్ రోడ్, పడమర: అహ్లువాలియాస్ ఎస్.ఎం.ఆర్. నిరంజన్ విల్లే.

నియమ నిబంధనలు:
1. అమ్మకపు వేలం SARFAESI యాక్ట్ ప్రకారం అధీకృత అధికారి సమక్షంలో ఇ-వేలం ద్వారా వేలము/బిడ్డింగ్ ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ పద్ధతిలో మా వెబ్‌సైట్ http://www.bankauctions.com, M/s. C1 India Private Limited సర్వీస్ ప్రొవైడర్ ద్వారా ఏర్పాటు చేసిన ప్లాట్‌ఫారంపై ఇ-వేలం జరుపబడును.
2. వేలం ఇతర నియమనిబంధనలు, బిడ్ పత్రాల ప్రొసీజర్‌పై ఆధారపడి ఉండును. బిడ్డర్లు వెబ్‌సైట్ Phoenix, www.phoenixarc.co.in మరియు సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ http://www.bankauctions.com, సెక్యూర్డ్ అస్తుల వివరములు/బిడ్ ఫారములు వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చును.
3. బిడ్డర్లు ఇ-వేలంలో పాల్గొనుటకు ఇ-వేలం కోటింగ్/బిడ్డింగ్‌లు వారి సొంత ఆఫీసుల నుండి / వారికి నచ్చిన ప్రదేశముల నుండి ఇంటర్నెట్ కనెక్టివిటీ ఏర్పరచినట్లుగా ఒక్కొక్క బిడ్డరు వారంతటవారే పాల్గొనవచ్చును. ఫినిక్స్/సర్వీస్ ప్రొవైడర్, ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టం క్రాష్‌డౌన్, పవర్ ఫెయిల్యూర్స్ మొదలగు వాటికి అధీకృత అధికారి బాధ్యత వహించరు.
4. ఇతర వివరములు, హెల్ప్, ప్రొసీజర్ మరియు ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ, ఔత్సాహిక బిడ్డర్లు M/s. C1 India Private Limited, సంప్రదించవలసిన నెం: 91-120-4888888, +91-124-4302000, 09821690968, ఇ-మెయిల్ ఐడి: support@bankauctions.com
5. బిడ్డర్లు ఫినిక్స్ వెబ్‌సైట్ అయిన www.phoenixarc.co.in ద్వారా కూడా వేలం వేయబోవు సెక్యూర్డ్ అస్తుల వివరములు / బిడ్డు ఫారములు పొందవచ్చును.
6. ఇ-వేలం పైన తెలిపిన తేది మరియు సమయంలో సెక్యూర్డ్ అస్తులు ' ఏది ఎలా ఉన్నది అది అలానే" షరతుపై నిర్వహించబడును.
7. ఔత్సాహిక కొనుగోలుదారులు / బిడ్డర్లు ఇప్పటి తెలియపర్చిన పోర్టల్‌లో http://www.bankauctions.com వారి పేరు నమోదు చేసుకొని యూజర్‌ఐడి మరియు పాస్‌వర్డ్ ఉచితంగా పొంది పైన తెలిపిన ఇ-వేలం తేది మరియు సమయంలో పొందుపరచవలెను.
8. ఇ-వేలంలో పాల్గొను కొనుగోలుదారులు / బిడ్డర్లు సెక్యూర్డ్ అస్తులపై 10% తిరిగి పొందు రిజర్వు ప్రైస్ లోని ధరావతు సొమ్ము, వారి పాన్ కార్డ్, ఒక వేళ కంపెనీ అయితే బోర్డ్ రిజల్యూషన్ మరియు నివాస ధృవీకరణను తేది:27.08.2018లోగా సమర్పించవలెను. ఔత్సాహిక కొనుగోలుదారులు / బిడ్డర్లు ఒక్కొక్క ఆస్తికి సంబంధించి విడివిడిగా ధరావతును సమర్పించవలెను.
9. విజేత కొనుగోలుదారు / బిడ్డరు 25% మొత్తమును (ధరావతును కలుపుకొని) ఐటం వారిగా అతడు/వారి ఆఫర్లను RTGS ద్వారా పైన తెలిపిన తరువాత బ్యాంక్ సమయం ముగిసేలోగా తేది: 28.08.2018 అనగా వేలం తేదీన ఫినిక్స్ వారి ఖరారుతో డిపాజిట్ చేయవలెను. విఫలమైనట్లయితే అమ్మకం రద్దుచేసి ధరావతుతో సహా విజేత బిడ్డరు / కొనుగోలుదారు చెల్లించినవన్నియూ రద్దు చేయుదరు.
10. ఇ-వేలములో విజేతకాని ఇతర బిడ్డర్లందరికీ ఫినిక్స్ ద్వారా ఇ-వేలం ముగిసిన 48 గంటలలోగా తిరిగి చెల్లించబడును. అట్టి ధరావతుపై ఎటువంటి వడ్డీ చెల్లించబడదు.
11. కొనుగోలులోని బ్యాలెన్స్ మొత్తమును విజేత కొనుగోలుదారు / బిడ్డర్లు అమ్మకం ఖరారు తేదీ నుండి పదిహేను (15) రోజులలోగా చెల్లించవలెను లేదా వ్రాత పూర్వక ఒప్పందంపై పొడిగించుకొనవచ్చును. ఒకవేళ విఫలమైనట్లయితే అంతకుముందు చెల్లించిన మొత్తములన్నియూ రద్దగును.
12. ఆస్తి తనిఖీ కొరకు లేదా మరింత సమాచారం కొరకు కాగోలు బిడ్డర్లు పైన తెలియజేబడిన చిరునామా వద్ద మిస్ గుర్లీన్‌చాబ్రా / శ్రీ అజిత్ కెవిన్ లేదా gurleen.chhabra@phoenixarc.co.in/ ajit.kewin@phoenixarc.co.in (email) లేదా (మొబైల్) 09167930326 / 09619866780 వద్ద సంప్రదించవలెను.
13. సెక్యూర్డ్ ఆస్తిపై ఏవైన రుణములు, ఆస్తి యొక్క టైటిల్ మరియు క్లెయింలు / బకాయిల కొరకు ఔత్సాహిక బిడ్డర్లు వారంతటవారే తనిఖీ చేసుకొను బాధ్యత తీసుకొనవలెను.
14. వార్తా పత్రికలలో ప్రచురించబడిన వేలం ప్రకటనయందలి తెలియజేయబడిన వివరములు దిగువ సంతకందారు పూర్తి సమాచారం మేరకు తెలియజేయబడినవి. అయినప్పటికీ దిగువ సంతకందారు ఏదేని పొరపాటు తప్పుడు స్టేట్‌మెంట్ లేదా ఒమిషన్ కొరకు బాధ్యత వహించరు లేదా బాధ్యున్ని చేయజాలరు.
15. వేలం ప్రక్రియ ఏ దశలోనైనా ఏ కారణము తెలుపకుండనే మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండగా అధీకృత అధికారి బిడ్ / ఆఫర్‌ను స్వీకరించవచ్చును / తిరస్కరించవచ్చు / మార్పులు చేయవచ్చును / రద్దు చేయవచ్చును లేదా వేలమును వాయిదా వేయవచ్చును.
16. విజేత కొనుగోలుదారు / బిడ్డరు చట్టబద్ధ బకాయిలు ఏవైనా అనగా పన్నులు, ఫీజు, స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు మొ॥వి వారే భరించవలెను. అందుకుగాను చట్టబద్ధ నిబంధనలు వర్తించు ప్రకారం అతడు / ఆమె పేరున బదిలీ చేయబడును.
17. పైన తెలిపిన వేలం అమ్మకం గురించి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్‌లోని రూల్ 9(1) క్రింద ఈ అమ్మకం నోటీసును రుణగ్రహీత / హామీదారుకు బకాయి చెల్లించమని కోరుతూ నోటీసుగా పరిగణించవలెను.
18. ఒకవేళ ఏదైన కారణం దృష్ట్యా వేలం షెడ్యూల్ మార్చినచో SARFAESI యాక్ట్,2002లోని సదుపాయముల క్రింద ఫినిక్స్‌వారు నోటీసు ద్వారా ప్రైవేటు ఒప్పందం ప్రాతిపదికన అమ్ముటకు పూర్తి హక్కులు కలిగియున్నారు.

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 07.08.2018
సం/- అధీకృత అధికారి
ఫినిక్స్ ఎఆర్‌సి ప్రైవేట్ లిమిటెడ్, ఫినిక్స్ ట్రస్ట్ ఎఫ్‌వై15-4

ఆస్తుల అమ్మకం కొరకు ఆన్‌లైన్ ఇ-వేలం
ఫినిక్స్ ఎఆర్‌సి ప్రైవేట్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్ : ధని కార్పొరేట్ పార్క్, 5వ అంతస్తు, 158, C.S.T. రోడ్, కలినా, శాంతాక్రజ్ (తూర్పు), ముంబయి - 400098.
Tel: 022- 6741 2314, Fax: 022- 6741 2313, CIN: U67190MH2007PTC168303
Email: info@phoenixarc.co.in Website: www.phoenixarc.co.in

ఆన్‌లైన్ ఇ-వేలం కొరకు బహిరంగ ప్రకటన
(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002, (SARFAESI యాక్ట్) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 సందరి రూలు 6, 7, 8 & 9 తో చదువబడు సదుపాయముల క్రింద)

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకమునకు మరియు రుణగ్రహీతకు మరియు ప్రత్యేకించి హామీదారుకు తెలియజేయడమేమనగా ఫినిక్స్ ఎఆర్‌సి ప్రైవేట్ లిమిటెడ్ వారి తరపున ఫినిక్స్ ట్రస్ట్ ఎఫ్‌వై 17-08(ఫినిక్స్) ట్రస్టీగా వ్యవహరించబడుతూ వారికి తనఖా పెట్టిన ఈ క్రింది అస్తులను (ఫినిక్స్) (వారి ఒప్పందం తేది:17.03.2017 వారి పేరున సౌత్ఇండియా బ్యాంక్ వారి రుణసదుపాయములను పరిశీలించి) " ఏది ఎలా ఉన్నదో అది అలానే" పద్ధతిన SARFAESI చట్టం, సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002 యొక్క రూల్ 6,7,8&9 లోని సదుపాయాల ప్రకారం బకాయి, భవిష్య వడ్డీ మరియు చార్జీలు వసూలు కొరకు దిగువ తెలిపిన అస్తిని మా వెబ్‌సైట్ అనగా http://www.bankauctions.com పై ఆన్‌లైన్ ఇ-వేలం ద్వారా అమ్మబడును.

రుణగ్రహీత పేరు:	ఓం బాటిల్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్, ఇ.నెం. 3-2-237, ఫ్లాట్ నెం.106, ఎస్‌బిహెచ్ కాలనీ-2, ఎల్‌బినగర్, హైదరాబాద్ - 500074, తెలంగాణ.
హామీదారుల పేర్లు:	1. శ్రీ షేక్ మస్తాన్ వలీ, 2. కుమారి ఎం.సూర్య కుమారి, 3. శ్రీ ఎస్.రామకృష్ణం రాజు
SARFAESI యాక్ట్,2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు ప్రకారం బకాయి/సెక్యూర్డ్ రుణం	తేది: 22.05.2015 నాటికి రూ.1,48,62,569/- (రూ. ఒక కోటి నలభైఎనిమిది లక్షల అరవైరెండు వేల ఐదు వందల అరవై తొమ్మిది మాత్రమే) + సాలుకు 13.60% చొప్పున భవిష్య వడ్డీ, నెలసరి మరియు తేది:01.05.2015 నుండి సాలుకు 2% చొప్పున అపరాధ వడ్డీ.
SARFAESI యాక్ట్,2002 ప్రకారం స్వాధీనం చేసుకున్నది.	భౌతికముగా
తనిఖీ తేది:	తేది:14.08.2018 (పద్నాలుగు ఆగస్టు రెండు వేల పద్దెనిమిది)(మంగళవారం)-మ.1.00గం.ల నుండి మ.3.00గం.ల మధ్య
ధరావతు సొమ్ము	ఐటం నెం.1కు ధరావతు: రూ.6,62,364/- (రూ.ఆరు లక్షల అరవైరెండు వేల మూడు వందల అరవై నాలుగు మాత్రమే). ఐటం నెం.2కు ధరావతు: రూ.4,56,048/- (రూ.నాలుగు లక్షల యాభైఆరు వేల నలభైఎనిమిది మాత్రమే) ధరావతు సొమ్మును RTGS ద్వారా "ఫినిక్స్ ట్రస్ట్ ఎఫ్‌వై 17-8" కరెంట్ ఖాతా నెం.0812529164, కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్: బాంద్రా ఈస్ట్, IFSC కోడ్: KKBK0001368 వారి పేరున పంపవలెను.
బిడ్లు దాఖలుకు ఆఖరి తేది (ఇ-వేలం)	తేది:27.08.2018 (ఇరవైఏడు ఆగస్టు రెండు వేల పద్దెనిమిది) (సోమవారం)-బ్యాంకింగ్ సమయం ముగింపునకు పూర్వమే
రిజర్వు ధర	ఐటం నెం.1: రూ.66,23,640/- (రూ.అరవైఆరు లక్షల ఇరవైమూడు వేల ఆరు వందల నలభై మాత్రమే) ఐటం నెం.2: రూ.45,60,480/- (రూ. నలభైఐదు లక్షల అరవై వేల నాలుగు వందల ఎనభై మాత్రమే)
బిడ్ ఇంక్రిమెంట్	రూ.50,000 & గుణాంకములలో
ఇ-వేలం తేది:	28.08.2018 (ఇరవైఎనిమిది ఆగస్టు రెండు వేల పద్దెనిమిది)(మంగళవారం)-ఉ.11.00గం.ల నుండి మ.12.00గం.ల మధ్య
వేలం పద్ధతి	ఆన్‌లైన్ ఇ-వేలం

వేలం వేయబోవు సెక్యూర్డ్ అస్తుల వివరణ

ఐటం నెం.1: శ్రీమతి ఎం.సూర్యకుమారి యజమానిగా: రంగారెడ్డి జిల్లా, మల్కాజిగిరి సర్కిల్, జిహెచ్ఎంసి క్రింద కవర్ చేయబడు బ్లాక్ నెం.17 పరిధిలో సర్వే నెం.844/16/ఎఎ లోని "అన్నపూర్ణ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ" క్రింద ప్లాట్ నెం.లు: 114, 115, 116, 117, 118, 119, 120 & 121లో మొత్తం 1562చ.గ. లేదా 1305.83చ.మీ. విస్తీర్ణంగల భూమిలో 89చ.గ. లేదా 74.40చ.మీ. అవిభాజ్య వాటాగాగల భూమిలో 500చ.గ. కార్ పార్కింగ్ కేటాయించగా 3068చ.అ. భారీ కట్టుబడి ప్రదేశముతో నిర్మించిన "సిల్వర్ నెస్ట్" అను పేరుగల రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లోని 2వ మరియు 3వ అంతస్తులలో పూర్తయిన రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. ఎస్-4 (డూప్లెక్స్) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: స్టెయిర్‌కేస్, లిఫ్ట్ & ఖాళీ ప్రదేశం, ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఖాళీప్రదేశం.

ఐటం నెం.2: శ్రీ షేక్ మస్తాన్ వలీ యజమానిగా: రంగారెడ్డి జిల్లా, మల్కాజిగిరి సర్కిల్, జిహెచ్ఎంసి క్రింద కవర్ చేయబడు బ్లాక్ నెం.17 పరిధిలో సర్వే నెం.844/16/ఎఎ లోని "అన్నపూర్ణ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ" క్రింద ప్లాట్ నెం.లు: 114, 115, 116, 117, 118, 119, 120 & 121లో మొత్తం 1562చ.గ. లేదా 1305.83చ.మీ. విస్తీర్ణంగల భూమిలో 85చ.గ. లేదా 71.06చ.మీ. అవిభాజ్య వాటాగాగల భూమిలో 160చ.గ. కార్ పార్కింగ్ కేటాయించగా 2165చ.అ. భారీ కట్టుబడి ప్రదేశముతో నిర్మించిన "సిల్వర్ నెస్ట్" అను పేరుగల రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లోని 2వ మరియు 3వ అంతస్తులలో పూర్తయిన రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. ఎస్-6 (డూప్లెక్స్) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: ఖాళీ ప్రదేశం, ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశం.

నియమ నిబంధనలు:
1. అమ్మకపు వేలం SARFAESI యాక్ట్ ప్రకారం అధికృత అధికారి సమక్షంలో ఇ-వేలం ద్వారా వేలము/బిడ్డింగ్ ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ పద్ధతిలో మా వెబ్‌సైట్ http://www.bankauctions.com, M/s. C1 India Private Limited సర్వీస్ ప్రొవైడర్ ద్వారా ఏర్పాటు చేసిన ప్లాట్‌ఫారంపై ఇ-వేలం జరుపబడును.
2. వేలం ఇతర నియమనిబంధనలు, బిడ్ పత్రాల ప్రొసీజర్‌పై ఆధారపడి ఉండును. బిడ్డర్లు వెబ్‌సైట్ Phoenix, www.phoenixarc.co.in మరియు సర్వీస్ ప్రొవైడర్ www.bankauctions.com, సెక్యూర్డ్ అస్తుల వేలం/బిడ్ ఫారములు వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చును.
3. బిడ్డర్లు ఇ-వేలంలో పాల్గొనుటకు ఇ-వేలం కోటింగ్/బిడ్డింగ్‌లు వారి సొంత ఆఫీసుల నుండి / వారికి నచ్చిన ప్రదేశముల నుండి ఇంటర్నెట్ కనెక్టివిటీ ఏర్పరచినట్లుగా ఒక్కొక్క బిడ్డరు వారంతటవారే పాల్గొనవచ్చును. ఫినిక్స్/సర్వీస్ ప్రొవైడర్, ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టం క్రాష్‌డౌన్, పవర్ ఫెయిల్యూర్స్ మొదలగు వాటికి అధీకృత అధికారి బాధ్యత వహించరు.
4. ఇతర వివరములు, హెల్ప్, ప్రొసీజర్ మరియు ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ, ఔత్సాహిక బిడ్డర్లు M/s. C1 India Private Limited, సంప్రదించవలసిన నెం: 91-120-4888888, +91-124-4302000, 09821690968, ఇ-మెయిల్ ఐడి: support@bankauctions.com
5. బిడ్డర్లు ఫినిక్స్ వెబ్‌సైట్ అయిన www.phoenixarc.co.in ద్వారా కూడా వేలం వేయబోవు సెక్యూర్డ్ అస్తుల వివరములు / బిడ్డు ఫారములు పొందవచ్చును.
6. ఇ-వేలం పైన తెలిపిన తేది మరియు సమయంలో సెక్యూర్డ్ అస్తులు ' ఏది ఎలా ఉన్నది అది అలానే" షరతుపై నిర్వహించబడును.
7. ఔత్సాహిక కొనుగోలుదారులు / బిడ్డర్లు ఇప్పటి తెలియపర్చిన పోర్టల్‌లో http://www.bankauctions.com వారి పేరు నమోదు చేసుకొని యూజర్‌ఐడి మరియు పాస్‌వర్డ్ ఉచితంగా పొంది పైన తెలిపిన ఇ-వేలం తేది మరియు సమయంలో పొందుపరచవలెను.
8. ఇ-వేలంలో పాల్గొను కొనుగోలుదారులు / బిడ్డర్లు సెక్యూర్డ్ అస్తులపై 10% తిరిగి పొందు రిజర్వు ప్రైస్ లోని ధరావతు సొమ్ము, వారి పాన్ కార్డ్, ఒక వేళ కంపెనీ అయితే బోర్డ్ రిజల్యూషన్ మరియు నివాస ధృవీకరణను తేది:27.08.2018లోగా సమర్పించవలెను. ఔత్సాహిక కొనుగోలుదారులు / బిడ్డర్లు ఒక్కొక్క ఆస్తికి సంబంధించి విడివిడిగా ధరావతును సమర్పించవలెను.
9. విజేత కొనుగోలుదారు / బిడ్డరు 25% మొత్తమును (ధరావతును కలుపుకొని) ఐటం వారిగా అతడు/వారి ఆఫర్లను RTGS ద్వారా పైన తెలిపిన తరువాత బ్యాంక్ సమయం ముగిసేలోగా తేది: 28.08.2018 అనగా వేలం తేదీన ఫినిక్స్ వారి ఖరారుతో డిపాజిట్ చేయవలెను. విఫలమైనట్లయితే అమ్మకం రద్దుచేసి ధరావతుతో సహా విజేత బిడ్డరు / కొనుగోలుదారు చెల్లించినవన్నియూ రద్దు చేయుదరు.
10. ఇ-వేలములో విజేతకాని ఇతర బిడ్డర్లందరికీ ఫినిక్స్ ద్వారా ఇ-వేలం ముగిసిన 48 గంటలలోగా తిరిగి చెల్లించబడును. అట్టి ధరావతుపై ఎటువంటి వడ్డీ చెల్లించబడదు.
11. కొనుగోలులోని బ్యాలెన్స్ మొత్తమును విజేత కొనుగోలుదారు / బిడ్డర్లు అమ్మకం ఖరారు తేదీ నుండి పదిహేను (15) రోజులలోగా చెల్లించవలెను లేదా వ్రాత పూర్వక ఒప్పందంపై పొడిగించుకొనవచ్చును. ఒకవేళ విఫలమైనట్లయితే అంతకుముందు చెల్లించిన మొత్తములన్నియూ రద్దగును.
12. ఆస్తి తనిఖీ కొరకు లేదా మరింత సమాచారం కొరకు కాగోలు బిడ్డర్లు పైన తెలియజేబడిన చిరునామా వద్ద మిస్ గుర్లీన్‌చాబ్రా / శ్రీ అజిత్ కెవిన్ లేదా gurleen.chhabra@phoenixarc.co.in/ ajit.kewin@phoenixarc.co.in (email) లేదా (మొబైల్) నెం. 09167930326 / 09619866780 వద్ద సంప్రదించవలెను.
13. సెక్యూర్డ్ ఆస్తిపై ఏవైన రుణములు, ఆస్తి యొక్క టైటిల్ మరియు క్లెయింలు / బకాయిలు కొరకు ఔత్సాహిక బిడ్డర్లు వారంతటవారే తనిఖీ చేసుకొను బాధ్యత తీసుకొనవలెను.
14. వార్తా పత్రికలలో ప్రచురించబడిన వేలం ప్రకటనయందలి తెలియజేయబడిన వివరములు దిగువ సంతకందారు పూర్తి సమాచారం మేరకు తెలియజేయబడినవి. అయినప్పటికీ దిగువ సంతకందారు ఏదేని పొరపాటు తప్పుడు స్టేట్‌మెంట్ లేదా ఒమిషన్ కొరకు బాధ్యత వహించరు లేదా బాధ్యున్ని చేయజాలరు.
15. వేలం ప్రక్రియ ఏదశలోనైనా ఏ కారణము తెలుపకుండనే మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండగా అధీకృత అధికారి బిడ్ / ఆఫర్‌ను స్వీకరించవచ్చును / తిరస్కరించవచ్చు / మార్పులు చేయవచ్చును / రద్దు చేయవచ్చును లేదా వేలమును వాయిదా వేయవచ్చును.
16. విజేత కొనుగోలుదారు / బిడ్డరు చట్టబద్ధ బకాయిలు ఏవైనా అనగా పన్నులు, ఫీజు, స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు మొ॥వి వారే భరించవలెను. అందుకుగాను చట్టబద్ధ నిబంధనలు వర్తించు ప్రకారం అతడు / ఆమె పేరున బదిలీ చేయబడును.
17. పైన తెలిపిన వేలం అమ్మకం గురించి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్‌లోని రూల్ 9 క్లాజ్ (1) క్రింద ఈ అమ్మకం నోటీసును రుణగ్రహీత / హామీదారుకు బకాయి చెల్లించమని కోరుతూ నోటీసుగా పరిగణించవలెను.
18. ఒకవేళ ఏదైన కారణం దృష్ట్యా వేలం షెడ్యూల్ మార్చినచో SARFAESI యాక్ట్,2002లోని సదుపాయముల క్రింద ఫినిక్స్‌వారు నోటీసు ద్వారా ప్రైవేటు ఒప్పందం ప్రాతిపదికన అమ్ముటకు పూర్తి హక్కులు కలిగియున్నారు.

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 07.08.2018
సం/- అధీకృత అధికారి
ఫినిక్స్ ఎఆర్‌సి ప్రైవేట్ లిమిటెడ్, ఫినిక్స్ ట్రస్ట్ ఎఫ్‌వై17-8